# 12. NPEGEL కార్యక్రమాల నియంత్రణ - పర్యవేక్షణ



# మేధా-  లోకమా మేలుకో మేలుకో ..

మేధా  లోకమా మేలుకో మేలుకో
కళ్ళు తెరచి నీవారిని ఒక్కసారి చూసుకో

కలమును నీచేతికిచ్చి హలమును చేపట్టినారు
నీడలోన నిన్ను పెట్టి ఎండలోన మండినారు
పరమాన్నము నీకు పెట్టి పస్తులతో ఎండినారు
ఎవరువారు ?
ఎవరివారు ?
అక్షరాలు రానివారు
అంధకారమందు నేడు బందీలై ఉన్నారూ
వెలుగునీవు తెస్తావని ఆశగ చూస్తున్నారు ... మేధా ...

బడులు నీకు కట్టాలని బండరాళ్ళు మోసినోళ్ళు
పగలనకా రేయనకా పలకలెన్నొ చేసినోళ్ళు
బతుకంతా నీకోసం బలపాలను సాదినోళ్ళు
ఎవరువారు ?
ఎవరివారు ?
అక్షరాలు రానివారు
అంధకారమందు నేడు బందీలై ఉన్నారు
వెలుగు నీవు తెస్తావని ఆశగ చూస్తున్నారు. ... మేధా ...

అమ్మ అయ్య కూలికెళితె ఆడించిన అక్కయ్యలు
పాలేరుగ తాను మారి చది ంచిన అన్నయ్యలు
పు స్తెతాడు కుదువ పెట్టి పై చదువులు కంపినోళ్ళు
ఎవరువారు ?
ఎవరివారు ?
అక్షరాలు రానివారు
మన తమ్ములు చెల్లెళ్ళు, మన అన్నలు అక్కయ్యలు
నావాళ్ళూ నీవాళ్ళు ి రంతా మనవాళ్లే
అంధకారమందు నేడు బందీలై ఉన్నారూ
వెలుగునీవు తెస్తావని ఆశగ చూస్తున్నారు !!
ఆశగ చూస్తున్నారు !! ... మేధా ...